



సోమవారం 11 మే 2026 పేజీలు : 8


## ప్రధాన రహదారిపై పడిన చెట్టు ట్రాఫిక్ కు అంతరాయం





# అమలులోకి లేబర్ కోడ్స్....

- అధికారిక గెజిట్ విడుదల చేసిన కేంద్రం
- మారనున్న పని గంటలు, జీతాల విధానం..
- కార్మిక సంఘాల్లో ఈ అంశం పై మళ్లీ చర్చ...?



# వైద్యుల రాతలతో రోగులు లబోదిబో!

మంచిర్యాల జిల్లాలో ఆరోగ్య సేవల రంగం వేగంగా విస్తరిస్తోంది. వందల సంఖ్యలో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి. ఈవిస్తరణతో పాటు పారదర్శకత,నైతిక ప్రమాణాల విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వైద్యులు రాసే ప్రిస్క్రిప్షన్లు సాధారణ ప్రజలకు అర్థంకాని విధంగా ఉండటం,బ్రాండ్ మందులకే ప్రాధాన్యం ఇవ్వడం,జనరిక్ మందులు పక్కనపడిపోవడం వంటి అంశాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.





- సాత్నాల ప్రాజెక్ట్ కాలువల పూడికతీత
- పనులు ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



# జిల్లాలో ఘణంగా రైతు వారో త్సవాలు

# అమలులోకి లేబర్ కోడ్స్....

**అధికారిక గెజిట్ విడుదల చేసిన కేంద్రం**
**మారనున్న పని గంటలు, జీతాల విధానం..**
**కార్మిక సంఘాల్లో ఈ అంశం పై మళ్లీ చర్చ...?**




**మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి):** గత కొన్ని ఏళ్ల తరబడి వివాదాస్పదంగా కొనసాగుతున్న నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ ద్వారా నోటిఫై చేయడంతో దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో మరోసారి చర్చ మొదలైంది. దాదాపు 29 పాత కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు ఉద్యోగుల పని గంటలు, జీతాల నిర్మాణం, సామాజిక భద్రత, మహిళా భద్రత, గిగ్ వర్కర్ల హక్కులపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు . కొత్త కోడ్స్ ప్రకారం వారానికి గరిష్ఠంగా 48 గంటల పని, ఒక రోజు వీక్లీ ఆఫ్, ఓవర్ టైమ్‌కు అదనపు భత్యం, ప్రతి ఉద్యోగికి నియామక పత్రం, 40 ఏళ్లు దాటిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు, మహిళా ఉద్యోగుల రాత్రి షిఫ్ట్ భద్రత వంటి అంశాలను తప్పనిసరి చేశారు. అలాగే ఉద్యోగి మొత్తం జీతంలో కనీసం 50 శాతం బేసిక్ పే ఉండేలా నిబంధనలు రూపొందించడంతో పీఎఫ్, గ్రాట్యుటీ ప్రయోజనాలు పెరగనున్నాయి. డెలివరీ బాయ్స్, గిగ్ వర్కర్లను కూడా సామాజిక భద్రత పరిధిలోకి తీసుకురావడం ఈ కోడ్స్‌లో కీలక అంశంగా మారింది.

**వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు, వాటి అంబంధ కార్మిక సంఘాలు.......**

అయితే ఈ లేబర్ కోడ్స్‌ను కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్ సహా పలు రాజకీయ పార్టీలు గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించాయి. వాటి అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టీబీజీకేఎస్ తదితర సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల్లో ఒక రోజు సమ్మె నిర్వహిస్తూ కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. కార్మిక హక్కులు బలహీనపడతాయని యాజమాన్యాలకు అధిక అధికారాలు కల్పించే ప్రమాదం ఉందని అప్పట్లో కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఇప్పుడిక కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నుంచి ఇప్పటివరకు పెద్దగా వ్యతిరేక స్పందన వెలువడకపోవడం గమనార్హంగా మారింది. కార్మిక వర్గాల్లో కూడా దీనిపై చర్చ కొనసాగుతోంది.

**బొగ్గు పరిశ్రమలో ఈ లేబర్ కోడ్స్ అమలు ఎలా ...?**

ముఖ్యంగా బొగ్గు గనుల్లో, అందులోనూ అండర్ గ్రౌండ్ గనుల్లో పని పరిస్థితులు ఇతర పరిశ్రమలతో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉంటాయని కార్మిక నాయకులు చెబుతు న్నారు. అధిక ఉష్ణోగ్రతలు, ప్రమాదకర పరిస్థితులు, నిరంతర శారీరక శ్రమ మధ్య పనిచేసే గనికార్మికులకు సాధారణ పరిశ్రమల మాదిరిగా ఒకే విధమైన పని గంటలు, షిఫ్ట్ విధానాలు అమలు చేయడం కష్టసాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.అండర్ గ్రౌండ్ కార్మికులకు ఇప్పటికే అమలులో ఉన్న భద్రతా నిబంధనలు, షిఫ్ట్ పరిమితులు, విశ్రాంతి సమయాలు, ప్రమాద భత్యాలు వంటి అంశాలపై కొత్త లేబర్ కోడ్స్ ప్రభావం ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత అవసరమని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఓవర్ టైమ్, షిఫ్ట్ వ్యవస్థ, కాంట్రాక్ట్ కార్మికుల నియామకం, భద్రతా ప్రమాణాల అమలులో మార్పులు వచ్చే అవకాశం ఉందని కార్మిక వర్గాల్లో చర్చ సాగుతోంది. కార్మిక శాఖ ఉమ్మడి జాబితాలో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో రూల్స్ ఖరారు చేసి నోటిఫై చేసిన తర్వాతే పూర్తి స్థాయిలో అమల్లోకి రానున్నాయి. దీంతో పరిశ్రమల వారీగా ప్రత్యేక మార్గదర్శకాలు వెలువడే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

## గంగపుత్ర మత్స్య సహకార సంఘ నూతన కమిటీ ఎన్నిక



**జన్నారం,మే10(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం తపాల్‌పూర్ సింగరాయిపేట గ్రామంలోని గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపాల్‌పూర్‌లోని సంఘ ఆవరణలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షులుగా శాఖపురం రాజయ్య, ఉపాధ్యక్షులుగా శాఖపురం కిష్టయ్య, కార్యదర్శిగా శాఖపురం రాజన్న ఎన్నికయ్యారు.డైరెక్టర్లుగా శాఖపురం కోటయ్య, గుమ్మల శంకరయ్య, కొండ్ర లచ్చయ్య, కొండ్ర కొండయ్య, కొండ్ర రాజయ్య, శాఖపురం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి,జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ నీరటి రాజేశ్వరి ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శాఖపురం రాజయ్య మాట్లాడుతూ, చెరువు మరియు గోదావరి నదిలో చేపల వేట ద్వారా ఉపాధి పొందేందుకు తమ సహకార సంఘ సభ్యులందరికీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, గ్రామస్తులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలు జూన్‌లో నిర్వహించాలి.

**--ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్**



**జన్నారం,మే10 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ఈనెల 11వ తేదీ నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో,అదే రోజు విద్యా వారోత్సవాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడంపై తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆదివారం రోజున అయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించే విద్యా వారోత్సవాలను జూన్ రెండో వారంలో నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దాదాపు 90% మంది ఉపాధ్యాయులు జనగణన విధుల్లో నిమగ్నమై ఉన్నారని, ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు,గ్రామీణ ప్రాంతాల్లో సమస్య తలెత్తుతుందని తెలిపారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బడిబాటను జూన్ మొదటి వారంలో నిర్వహించాలని, జనగణన విధులు కేటాయించబడిన ఉపాధ్యాయులను కాకుండా వేరే వారిని వారోత్సవాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖకు సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

## మోదీ హైదరాబాద్ సభకు ప్రత్యేక రైలులో బయలుదేరిన బీజేపీ శ్రేణులు

**రఘునాథ్ వెరబెల్లి నాయకత్వంలో మంచిర్యాల నుంచి భారీగా తరలింపు**



**మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి):**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరయ్యేందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి నాయకత్వం లో మంచిర్యాల జిల్లా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక రైలులో బయలు దేరారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద పార్టీ శ్రేణులు ఉత్సాహభరితంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు తొలిసారిగా వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సుమారు రూ.8 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు, మహిళా మోర్చా ప్రతినిధులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన సీనియర్ బీజేపీ నాయకులు



**మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రం నుంచి బీజేపీ సీనియర్ నాయకులు ఆదివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.హైదరాబాద్‌లో నిర్వహించిన నరేంద్ర మోదీ సభ సందర్భం గా మంచిర్యాల జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో ర్యాలీగా బయలుదేరి సభకు హాజరయ్యారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ర్యాలీలో సీనియర్ నాయకులు ఆరు ముళ్లపోశం, కాసెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ రఘునందన్ రావు, తులా మధుసూదన్ రావు, దాస్య నాయక్, బొలిశెట్టి తిరుపతి, కొండపాక చారి, దుర్గం సమ్మయ్య, తాజ్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని పట్టించుకోకుంటే ఒంటరివాళ్లు అవుతారు

**హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య**

**మంచిర్యాల, 10 మే (ప్రజా జ్యోతి):**బీసీ కులాల ఉద్యమాలను రాజకీయ నాయకులు పట్టించుకోకపోతే భవిష్యత్తు లో తీవ్ర రాజకీయ ఇబ్బందు లు ఎదుర్కోవాల్సి వస్తుందని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య హెచ్చరించారు. ఆమె మాట్లాడుతూ, బీజేపీ పార్టీలో అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ ఉన్న అగ్ర నాయకులకు అనుకూలంగా వ్యవహరించిన వారికే రాజకీయ అవకాశాలు లభిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తానే గొప్ప నాయకుడినని భావించే వారిని అణచివేయడానికి కొందరు అగ్ర నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర మంత్రి, ఎంపీగా ఉన్న బండి సంజయ్ బీసీ ఉద్యమాలకు ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదని, రాష్ట్రంలోని బీసీ వర్గాలకు దూరంగా ఉన్నారని ఆమె విమర్శించారు. ప్రస్తుతం ఆయన కుటుంబానికి సంబంధించిన వివాదాల నేపథ్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూడా ఆయన ఒంటరితనాన్ని ఎదుర్కొంటు న్నారని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి ఇతర పార్టీల్లోని బీసీ నాయకులకు కూడా హెచ్చరిక గాభావించాలని సూచించారు.బీసీ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులు బీసీ ఉద్యమాలకు బహిరంగంగా నైనా, పరోక్షంగానైనా మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. అన్ని పార్టీల్లోనూ బీసీ నాయకులను అణచి వేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో కూడా కొంతమంది బీసీ, ఎస్సీ నాయకులకు పదవీ గండం కనిపిస్తోందని అన్నారు. టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీలో కూడా ఇమడలేకనే ఈటెల రాజేందర్ వంటి నాయకులు బయటకు వచ్చారని, బీజేపీలోనూ ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వేరే పార్టీలో చేరలేక, ప్రస్తుత పార్టీలో ఇమడలేక కొందరు నాయకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బీసీ ప్రజాప్రతినిధులు ఉద్యమాలకు అండగా నిలిస్తే బీసీ సంఘాలు కూడా వారికి మద్దతుగా ఉంటాయని తెలిపారు. ఒంటరిగా రాజకీయంగా నిలబడటం కష్టమని, కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కోవాలంటే సామూహిక బలం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకురాలు కుమ్మరి కోదూరి లీలావతి ప్రజాపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ పోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్‌లో కన్నుల పండుగలా పోచమ్మ బోనాలు.

**--ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం**



**జన్నారం,మే 10(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాల పండుగను కన్నుల పండుగలా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై పెట్టుకుని, డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ముగిసిన క్రికెట్ సంబరం విజేతలకు బహుమతుల పంపిణీ



**నెరడిగొండ, మే 10 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో ఉత్సాహంగా సాగిన వడూర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విజేతలకు బహుమతులు అందజేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ప్రథమ బహుమతి: హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో వడూర్ రైడర్స్ జట్టు విజేతగా నిలిచింది. వీరికి రూ. 20,000 నగదుతో పాటు ట్రోఫీని ఎమ్మెల్యే అందజేశారు. ద్వితీయ బహుమతి: రన్నరప్‌గా నిలిచిన బ్లాక్ బాస్టర్స్ జట్టుకు రూ. 10,000 నగదు మరియు ట్రోఫీని బహూకరించారు. బహుమతుల ప్రధానోత్సవం అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. "క్రీడల్లో గెలుపోటములు సహజం. గెలిచినప్పుడు పొంగిపోకూడదు, ఓడినప్పుడు కృంగిపోకూడదు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ ముందుకు సాగాలి. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున, యువత తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆటలు ఆడాలి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ పందరీ, నాయకులు సుజీల్, భూషణ్ మరియు గ్రామస్తులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ నాయకపోడ్ జాతిరత్నం మద్దిరాంచందర్ వర్ధంతి



**జన్నారం, మే 10(ప్రజాజ్యోతి)** మండలంలోని రాంపూర్ గ్రామ కమాన్ వద్ద ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు మద్దిరాంచందర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు మార్నేని భూమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడి నాయకపోడ్ తెగకు పూల బాటలు వేసిన జాతిరత్నం, నాయకపోడు ముద్దుబిడ్డ మద్దిరాంచందర్‌కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెగ నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీ నాయకపోడ్ అస్తిత్వాన్ని కాపాడుకోవ దానికి మద్దిరాంచందర్‌ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకై అహర్నిశలు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. నాయకపోడ్ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడతామని తెగ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాదం బాపు, జిల్లా ఉపాధ్యక్షులు సాదం చిన్నయ్య, దండేపల్లి మండల అధ్యక్షులు ఏదుల రమేష్, రాజుగూడ గ్రామ అధ్యక్షులు బట్టు రాజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈపీఎస్-95 పెన్షనర్లకు శుభవార్త..

**కనీస పెన్షన్ 7,500 కు పెంపు**




**మంచిర్యాల,10,మే (ప్రజా జ్యోతి):** భారత కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ ఈపీఎస్–95 పింఛన్ దారులకు సంబంధించిన కీలక ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగుల పెన్షన్ పథకం–1995 (ఈపీఎస్ –95) కింద ప్రస్తుతం పొందుతున్న కనీస పెన్షన్‌ను భారీగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1995 ఈపీఎస్–95 పథకం ద్వారా కల్పించిన అధికారాలను వినియోగించుకొని, కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో ప్రస్తుత మరియు భవిష్యత్తు పెన్షనర్లకు చెల్లించే కనీస నెలసరి పింఛన్‌ను 7 వేల 500 కు పెంచు తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సవరించిన పెన్షన్ 30, ఏప్రిల్, 2026 నుంచి తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది. అలాగే అర్హులైన పింఛను దారులందరికీ పెంచిన పెన్షన్ మొత్తాన్ని 1,మే , 2026 నుంచి పంపిణీ చేయడం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ అధికారిక ప్రకటన జారీ చేశారు. పెన్షన్ పంపిణీ సంస్థలు, సంబంధిత శాఖలు సజావుగా మరియు సకాలంలో పెంచిన పెన్షన్ అమలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా లక్షలాది ఈపీఎస్–95 పెన్షనర్లకు ఉపశమనం కలగనుంది.

## ఫోటో క్యాప్చర్‌తో ఉపాధి కూలీల కష్టాలు

**జంబుల్ధరిలో నెట్‌వర్క్, సర్వర్ సమస్యలతో అవస్థలు**



**ఆసిఫాబాద్ మే 10** ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జంబుల్ధరిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ఫోటో క్యాప్చర్ విధానం ఇబ్బందికరంగా మారిందని కూలీలు వాపోతున్నారు. ఉపాధి పనుల్లో ఇటీవల పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే ఫోటో అప్లోడ్ సమయంలో నెట్‌వర్క్ పనిచేయకపోవడం, సర్వర్ బిజీగా ఉండటంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఫోటోలు అప్లోడ్ కాకపోవడంతో పని పూర్తయినా గంటల తరబడి పని ప్రదేశంలోనే వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మొహానికి మట్టి, చెమట అంటుకుని ఉంటుంది. అలాంటి ఫోటో క్యాప్చర్ అవుతోంది. ఫోటో లేకపోతే హాజరు పడదు” అని కూలీలు వాపోతున్నారు. ఫోటో క్యాప్చర్ కోసం వినియోగిస్తున్న ఫోన్లు సరిగా పనిచేయకపోవడం కూడా సమస్యగా మారింది. తక్కువ సామర్థ్యం గల ఫోన్లతో యాప్ హ్యాంగ్ అవుతోందని, ఫోటోలు నమోదు కావడం లేదని తెలిపారు. సరైన ఫోన్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నెట్‌వర్క్ సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ విధానం అమలు చేయాలని కూలీలు కోరుతున్నారు.

## ప్రధాన రహదారిపై పడిన చెట్టు ట్రాఫిక్ కు అంతరాయం

**లక్ష్మీ పూర్ సర్పంచ్ రాందాస్ స్థానికుల సహకారంతో చెట్టును తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు:**




**మే 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం టొంకిని గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా ఓ భారీ చెట్టు నేలకొరిగింది. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై చెట్టు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక ప్రజాప్రతినిధి రాందాస్ అతని సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో రహదారిపై పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. త్వరితంగా స్పందించి సమస్యను పరిష్కరించిన రాందాస్‌కు స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంపు.. నేటి నుంచే ప్రారంభం

**వాంకిడికలాం జడ్పీహెచ్ఎస్‌లో 25 వరకు శిక్షణ**

**సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి: హెచ్ఎం నటరాజ్**



**ఆసిఫాబాద్ మే 10** ప్రజా జ్యోతి పీఎం శ్రీ జడ్పీ హెచ్ఎస్ వాంకిడికలాం పాఠశాలలో నేటి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు నటరాజ్ తెలిపారు. వాంకిడి జడ్పీ హెచ్ఎస్‌లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే బాలబాలికలందరికీ వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యోగా, డ్యాన్స్, ఆటలు, క్రాఫ్ట్, డ్రాయింగ్ అంశాలపై ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు

## ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధుడికి ఘన నివాళి.

**మందమర్రిలో మద్ది రామచందర్ 25వ వర్ధంతి సభ భావోద్వేగభరితం.**



**మందమర్రి, మే 10(ప్రజాజ్యోతి ):** ఆదివాసీ సమాజ హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన ఆదివాసి నాయికపోడ్ సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు మద్ది రామచందర్ 25వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మందమర్రిలో నిర్వహించిన స్మారక సభ భావోద్వేగ వాతావరణంలో సాగింది. ఆదివాసీ సమాజానికి దిశానిర్దేశం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన రామచందర్ సేవలను స్మరించుకుంటూ నాయకులు, సంఘ ప్రతినిధులు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు.పట్టణంలోని కార్యక్రమ ప్రాంగణానికి ఉదయం నుంచే ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మద్ది రామచందర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మేసినేని రాజన్న మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం మద్ది రామచందర్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ అఘాయిత్యాల పర్యవేక్షణ కమిటీ సభ్యులు పెద్ది రాజన్న మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతకు ఆయన బలమైన పునాది వేసారని పేర్కొన్నారు.జిల్లా మాజీ అధ్యక్షులు లౌడం రాజ్‌కుమార్, మాజీ ఉపాధ్యక్షులు ఎదుల రాయమల్లు, ఉపాధ్యక్షులు రెడ్డి లక్ష్మణ్, మండల కోశాధికారి సేనేని ప్రదీప్, గాంధారి జిల్లా మైసమ్మ పూజారులు దైనేని రమేష్ తదితరులు పాల్గొని రామచందర్ సేవలను కొనియాడారు. అలాగే పెద్ది శ్రీధర్, పెద్ది భార్గవ్, పల్లె మహేందర్ తదితరులు సభలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సమయంలో యువత పెద్ద సంఖ్యలో హాజరై ఆదివాసీ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. సభ ప్రాంగణంలో కనిపించిన ప్రజల అనుబంధం, నాయకుల భావోద్వేగ ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## జన్నారం గోదాంను సందర్శించిన డీఆర్డీవో

**హమాలీల సంఖ్య పెంచాలని ఆదేశం.**



**జన్నారం,మే 10(ప్రజాజ్యోతి)** జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీవో) పీ.కిషన్ ఆదివారం జన్నారం మండలంలోని గోదాంను ఆకస్మికంగా సందర్శించారు.గోదాం వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన డీఆర్డీవో, లారీలు ఆగకుండా త్వరగా అన్‌లోడ్ అయ్యేలా హమాలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. ట్రక్ షీట్లను వెంటనే అందించాలని గోదాం ఇన్‌చార్జితో మాట్లాడారు. అనంతరం పోనకల్ పీపీసీని సందర్శించి, అక్కడి వెయింగ్ మిషన్‌ను పరిశీలించారు. రైతులు, కమిటీ సభ్యులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఇప్పటివరకు 36 లారీల ధాన్యం అన్‌లోడ్ కాగా,ఈరోజు మరో 20 లారీలు అన్‌లోడ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణపనులను త్వరలో చేపడుతాం

**రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్**



**బాసర మే 10 (ప్రజా జ్యోతి),** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి హనుమంతరావు జిల్లా కలెక్టర్ భ్రువేశ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు విస్తృతంగా పర్యటించారు. గత నెల ఆరున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రులచే ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు.దీంతో బాసర ఆలయ పునర్నిర్మాణం చేపట్టేందుకుగాను రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్ భ్రువేశ కుమార్ ఇతర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ముందుగా బాసర సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో చేపట్టే మార్పులు చేర్పులను ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపడతామని ఇంజనీరింగ్ అధికారులు ఆలయ అధికారులు తెలిపారు.త్వరలోనే టెండర్లను పిలిచి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనేదేవి, ఏఈఓ గంగా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు

## దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే 10 ,( ప్రజాజ్యోతి ).**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు.ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘణంగా రైతు వారో త్సవాలు’





## సాత్నాల ప్రాజెక్ట్ కాలువల పూడికతీత పనులు ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,మే 10, (ప్రజా జ్యోతి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాలయం లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో రైతు వారోత్స వాలు అత్యంత ఉత్సాహంగా ఘణంగా జరుపుకుంటున్నారు. రైతు వారో త్సవాల ద్వారా సాగునీటి రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ‘ప్రజా పాలన – ప్రగతి ప్రణాళి క’ రైతు వారోత్సవాల్లో భాగంగా నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాత్నాల మండల కేంద్రంలోని ప్రాజెక్టు కుడి కాలువ పరిధి లోని మేడిగూడ– సి కెనాల్ వద్ద పూడికతీత పనులను ఆయన ముఖ్య అతిథిగా హా జరై పూజ కార్యక్రమాలు నిర్వ హించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఈ నెల 4 నుండి మే 9 వరకు నిర్వహిస్తున్న ఈ రైతు వారోత్సవాల ద్వారా సాగునీటి రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధా న్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాత్నాల ప్రాజెక్టుకు సంబం ధించి మొత్తం 3.6 కిలోమీటర్ల పొడవున్న కుడి ప్రధాన కాలు వలో, ప్రస్తుతం 1.5 కిలోమీట ర్ల మేర పూడికతీత, కంప చె ట్ల తొలగింపు పనులను చేపట్టడం జరుగుతుందని తెలి పారు. అదేవిధంగా జిల్లావ్యా ప్తంగా సాగునీటి కాలువలు, చెరువుల్లో పూడికతీత పను లు, కంప చెట్ల తొలగింపును ముమ్మరంగా చేపట్టడం జరు గుతుందన్నారు. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు ని ర్వహించి, పంట పొలాలకు స క్రమంగా నీరు అందేలా గేట్ల నిర్వహణను పర్య వేక్షిస్తార న్నారనీ వివరించారు. ఉపాధి హామీ కింద సుమారు 3000 మ్యాన్ డేస్ లక్ష్యంతో ఈ ప నులు జరుగుతున్నాయని, దీనివల్ల ఆయకట్టు చివరి వరకు సాగునీరు సక్రమంగా అందుతుందన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం పని ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. కూలీలు ఉదయం పనులకు వచ్చేలా మోటివేట్ చేయాలని, వారి కి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ కోసం టెంట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం సాత్నాల ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించి, మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 69 లక్షల నిధులను మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, డీఈ శ్రీనివాసరావు, ఏఈ మహేష్, ఎంఆర్ఓ రామారావు, ఎంపిడిఓ వెంకట్ రాజు, ఏపీఓ వెంకట రమణ, సర్పంచ్ అంజనా బాయి, ఇతర అధికారులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**రామకృష్ణాపూర్, మే 10(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉదయ్ ఓంని హాస్పిటల్ సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపెల్లి సరిత ప్రారంభించారు. సుమారు 200 మందికి బీపీ, ఈసీజీ, 2డీ ఈకో తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను యథావిధిగా కాంట్రాక్ట్‌లోనే కొనసాగించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

**హైదరాబాద్, 10, మే (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆదివారం పిలుపు నిచ్చారు. ఏళ్లుగా సేవలందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సరైన గౌరవం, ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని క్యాడర్ల ఉద్యోగులకు మూడు నెలల నుంచి ఐదు నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగు తుందని, ఏజెన్సీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఆల్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్, సెక్యూరిటీ గార్డులు, కాంటిజెంట్ వర్కర్లు, ఆయుష్ ఎస్ఎన్‌వోలు తదితర ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం 2021 నుంచి రూ.15 వేల 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ చట్టాల ప్రకారం ఉద్యోగుల వాటాలతో పాటు యజమాని వాటాలను సక్రమంగా ప్రతినెల ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, 2016 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన “సమాన పనికి సమాన వేతనం” తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు చట్టప్రకారం రావలసిన పండగ, జాతీయ, అర్జిత సెలవులను అమలు చేయాలని తెలిపారు.నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ వేతనాలు ఇవ్వాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 15 న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతే విజయానికి మార్గమని, పోరాటమే హక్కుల సాధనమని ఆయన అ న్నారు.

## స్వయం ఉపాధి పథకాల ఏ ర్పాటు కు యువత ముందు కు రావాలి

**ఆదిలాబాద్ లో ప్యూర్ డెయి రీ ప్రారంభోత్సవంలో బోరంచ శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 10 , (ప్రజా జ్యోతి)**స్వయం ఉపాధి పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వాటి స్థాపన కు యువత ముందుకు రావాలని ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపు నిచ్చా రు.ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌లో ఆదివారం "ప్యూర్ డెయిరీ ఫార్మ్ ఫ్రెష్ మిల్క్" నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్ర మానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్య మైన పాలు, పాల ఉత్పత్తులు అందించే లక్ష్యంతో ప్రారంభిం చిన ప్యూర్ డెయిరీ యాజ మాన్యాన్ని అభినందించారు. వ్యాపార రంగంలో యువత ముందుకు రావడం అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరావు పేట గ్రామ సమీపంలోఉన్న పోలీస్ చెక్పోస్ట్ను సందర్శించి ఎస్సై సాగర్ తో కలిసి డీఎస్పీ వహీదోద్దీన్ పరిశీలిస్తున్న క్రమంలో

**పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని అదుపులో తీసుకొని:**

**బియ్యం స్వాధీనం ఇద్దరి పై కేసు నమోదు,సిర్పూర్ (టి) పోలీసులు:**





**మే10,సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వెంకటరావు పేట్ గ్రామ సమీపంలో ఉన్న పోలీస్ చెక్పోస్ట్ ను ఎస్సై సాగర్ తో కలిసి సందర్శించిన డి.ఎస్.పి వహీదుద్దీన్.చెక్ పోస్ట్ వద్ద రికార్డులను పరిశీలిస్తున్న క్రమంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో రెండు టీవీఎస్ ఎక్సెల్ వాహనాల మీద వెంకట రావు పేట్ గ్రామనికి చెందిన దంద్రా విట్టల్, దంద్రా గణేష్ 2 క్వింటల్లా పిడిఎఫ్ బియ్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేస్తుండగా వారిని అదుపులో తీసు కొని పిడిఎఫ్ బియ్యాన్ని సిర్పూర్ (టి) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై సాగర్ తెలిపారు.

## మైనర్ లు వాహనాలు నడిపితే పేరెంట్స్ పై కేసులు నమోదు

**ఎస్సై రాహుల్ గైక్వాడ్**



**ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి)** మైనర్ లు వాహనాలు నడిపితే పేరెంట్స్ పై కేసులు నమోదు చేస్తామని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు ఆదివారం ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో రోడ్డు భద్రతలు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పలువురు మైనర్లునడుపుతున్న వాహనాలను పట్టుకొని మిడిమిడి వయసులో రోడ్డు భద్రత విషయాలు తెలియకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని వయస్సు మీరని బాలబాలికలకు అవగాహన కల్పించా రు తమ పిల్లలు వాహనాలు నడపడానికి వారి తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల ప్రేరణ అధిక ప్రేమ వల్ల జరుగుతుందని అన్నారు పిల్లలు స్వతంత్రంగా వాళ్ళు నడపలేరని వారికి అవగాహన కల్పించడంలో పేరెంట్స్ విఫలం వల్లే జరుగుతుంద న్నారు ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు కుటుంబ పెద్దలే అవుతారని ఎస్సై అన్నారు ఈ మేరకు పిల్లలపై కాకుండా పిల్లల పేరెంట్స్ పై కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చ రించారు దీనిపై కుటుంబ పెద్దలు క్షుణ్ణంగా ఆలోచించి పిల్లలు పిల్లలు ప్రమాద బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా పేరెంట్స్ పై ఉందని సూచించారు

## కడం, హైదరాబాద్ బస్సును పునరుద్ధరించాలి

**ఆర్టీసీ డిఎం కు వినతి**



**ఖానాపూర్ మే 10( ప్రజా జ్యోతి )** గత అర్ధ శతాబ్ద కాలంగా నిర్మల్ ఆర్టీసీ బస్సు డిపో నుండి ఖానాపూర్ మీదుగా కడం హైదరాబాద్ బస్సు ఉదయం 5 గంటలకే నడిపే వారిని దాన్ని పునరుద్ధంప చేయాలని పబ్లిక్ ప్రిపర్ పీస్ కో ఆర్డినేటర్ నే దూరి లలిత కుమారి,జాకప్ న్యాయవాదులు నిర్మల్ డిఎం కు వినతి పత్రం సమర్పించారు గత ఐదు సంవత్సరాల నుండి బస్సు ప్రారంభించడం మానేయడం పరిపాటిగా మారిందని దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన చెందారు ఉదయం కడెం నుండి ఖానాపూర్ మీదుగా హైదరాబాద్ వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సు వల్ల అనారోగ్యపరంగా ఆసుపత్రులకు వ్యాపార పరంగా వెళ్లే వ్యాపారస్తులకు, వివిధ పనుల కోసం వెళ్లి తిరిగి రాత్రి వరకు తమ తమ గమ్యస్థా నాలకు చేరుకునె అవకాశం ఉండేదని అన్నారు ఈ బస్సు రద్దు తో మహిళలు వ్యాపారులు విద్యార్థులు ఇతరత్రా ఎమర్జెన్సీ పను లు చేసుకునే పేద ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తు న్న దృశ్య నిర్మల్ డిఎం తిరిగి బస్సును పునరుద్ధరించాలని పలువురు ఖానాపూర్, కడెం,మండల ప్రజలు కోరుతున్నారు

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ వేడుకలు



**సోన్, మే 10(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలో పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతంగా ముగించారు.సోన్ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ముత్కపల్లి నరేష్, గురజాల సత్య నారాయణ, బెజ్జరం రమణ, కమ్మరి విజయ్, రత్నయ్య, మామిడాల సంతోష్ పాల్గొన్నారు.

## ఖడ్డోడి గ్రామం లో నీటి సౌకర్యం కల్పించాలి.

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టి ఎ జి ఎస్ మండల సంఘం...**





**అదిలాబాద్ టౌన్,మే 10 (ప్రజా జ్యోతి )**అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండల కేంద్రంలో కడ్డోడి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి సౌకర్యం కల్పించాలని ఆదివారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ( టి ఏ జి ఎస్ ) మండల కమిటీ సభ్యులు ప్రభుత్వాన్నిడిమాండ్ చేసారు. స్థానిక సర్పంచ్ గేడం అమృతరావ్ మాట్లాడుతూ కడ్డోడి గ్రామలో 75 కుటుంబాలు ఉన్నాయి. కానీ ఒక్కటే చేతి పంపు ఉండటం ద్వారా గ్రామ ప్రజలకు నీరు సరి పడటం లేదు అని అలాగే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించటం లేదు అన్ని సర్పంచ్ అన్నారు. అలాగే వాళ్ళకు మిషన్ భగీరథ నీరు కూడా అందటం లేదు. ఆ ఒక్కటే చేతి ఉండటం ద్వారా గ్రామ ప్రజలకు నీరు సరి పడటం లేకపోవడంతో 3కిలో మీటర్ దూరం లో ఒక బావి ఉంది. గ్రామ ప్రజలు ఆ బావి నుండి నీరు తెచ్చుకుంటున్నారు. కడ్డోడి గ్రామానికి త్రీ ఫేజ్ కరెంట్ కనెక్షన్ చేయాలి,అలాగే గ్రామ పక్కన ఒక్క బావి ఉంది దానిని రిపేర్ చేయాలని ఖాడ్డోడి గ్రామానికి గాదిగూడ మండల అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఆ గ్రామం లో నీరు సమస్య పరిష్కారం కావటం లేదు అని టి ఎ జి ఎస్ మండల కమిటీ కార్యదర్శి కుంర భీంరావ్ టీఏజీఎస్ మండల అధ్యక్షుడు కోట్నాక్ సక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తొడసం లక్ష్మణ్, ఆత్రం గుణవంత్ రావ్, ఆత్రం హీరా బాయి,మాడవి మహాదుబాయి, దాం బాయి,ప్రదీప్ నాగేష్ పాల్గొన్నారు.

## పెంచికల్పేట్ క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలి స్తున్న ట్రాక్టర్లు పట్టివేత

డ్రైవర్లు,యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం

దహెగాం ఎస్సై రమేష్:



మే 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని దహెగాం మండలంలోని లగ్గాం సమీపంలోని పెంచికల్ పేట్ క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేశ్ తెలిపారు. బ్రాహ్మణ చిచ్చాలకు చెందిన బోరె వెంకటి, తిరుపతి,భీంకరి తోగయ్య, దందెర భాగ్య,పాయి రాల అంజన్న, పాయిరాల మధుకర్ లగ్గాం కు చెందిన డాకూరి నరేష్, కాగజ్ నగర్ కు చెందిన అఫ్జల్ బియ్యబాని లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

## తమ ఇళ్లలో పనిచేసే వంటమనుషుల, సెక్యూ రిటీ గార్డుల, డ్రైవర్ల, సహాయకుల

మొబైల్ నెంబర్, ఫోటో ఆధార్ కార్డ్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి

నేపాల్‌కు చెందిన వర్కర్ల నియామకంలో ప్రత్యేక అప్రమత్తత అవసరం:

భద్రత కోసం ముందస్తు వెరిఫికేషన్ తప్పనిసరి

జిల్లా ఎస్పీ నీతిక పంత్:



మే 10,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో నివసిస్తున్న ఇంటి యజమానులు తమ ఇళ్లలో పనిచేయుటకు నియమించుకున్న వంట మనుషుల సహాయ కుల,డ్రైవర్ ల, సెక్యూరిటీ గార్డుల,ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, ఫోటో వివరాలను తప్పనిసరిగా స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ నీతిక తెలిపారు.. శనివారం వెలువడించిన పత్రిక ప్రకటనలో జిల్లా ఎస్పీ నీతిక తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీం జిల్లాలో నివ సిస్తున్న ఇంటి యజమా నులు భవిష్యత్తులో నియ మించుకోవాలనుకున్నా, ప్రస్తుతం నియమించు కున్న వంట మనుషుల, సెక్యూరిటీ గార్డుల,డ్రైవర్ల, సహాయకుల సమాచారం తోపాటు ఫోటో, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు పూర్తి వివరాలను స్థానిక సమీప పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు అదేవిధంగా తమ ఇళ్లలో లేదా భవనాలలో అద్దెకు గదులు ఇచ్చే యజమాను లు కూడా అద్దెదారుల పూర్తి వివరాలను ముంద స్తుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేసి, పోలీసుల ద్వారా వెరిఫికేషన్ చేయిం చుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ నీతిక పంత్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో భద్రతా పరమైన అంశాలను దృష్టిలోఉంచు కుని, ఇంటి పనులకోసం నియమించుకునే వ్యక్తుల వివరాలను ముందుగా పోలీస్ శాఖకు అందించ డం ద్వారా అనుమాదా స్పద ఘటనలు నివారించ వచ్చని జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలియజేశారు.

## మానవత్వానికి మారుపేరుగా లఖంపూర్ - జి



నేరడిగొండ, మే 10 (ప్రజాజ్యోతి): ఆర్థిక స్థోమత లేక ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకూడదని భావించిన ఆ గ్రామం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. కట్న కానుకల దురాచారాన్ని పక్కన పెట్టి, ఊరంతా ఒక కుటుంబమై వధువుకు అండగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా నేరడిగొండ మండలం లఖంపూర్ –(జి) గ్రామపంచాయతీలో ఈ ఆదర్శవంతమైన సంఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన మేత్రం ఎతమ్మ బాయి – భీమ్ రావు దంపతుల కుమార్తె మేత్రం రత్నకుమారి వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా గ్రామ పటేల్, దేవరి, మహజన్లు మరియు గ్రామస్తులందరూ కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఉన్న మొత్తం 57 కుటుంబాలు, ఒక్కో కుటుంబం 501/– రూపాయల చొప్పున సేకరించి వధువుకు ఆర్థిక సాయం 28551/ అందించారు.ఈ క్రమంలో ఆదివారం (10/05/2026) రోజున మొత్తం /– రూపాయలను (గ్రామ నిధితో కలిపి) వధువు కుటుంబానికి అందజేశారు. ప్రతి ఏటా గ్రామంలో జరిగే పెళ్లిళ్లకు ఇదే విధంగా సాయం చేస్తూ, కట్న కానుకలను నిషేధించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం సుంగు, మాడవి దేవురావు, పూజారి ఆత్రం గంగారాం,లఖంపూర్ గ్రామ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్, సోనేరావు, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందిన పోర్తేటి బిచ్చు కుటుంబాన్ని

పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ

50 కేజీల బియ్యం,10 లీటర్ల వంటనూనె అందజేసిన బీజేపీ నాయకులు:



మే 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గం లోని పెంచికల్పేట్ మండల పరిధిలోని జల్లెడ గ్రామంలో మాన వత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోర్తేటి బిచ్చు కుటుంబాన్ని బీజేపీ నాయకులు కొండగొర్ల విజయ్ ,పోర్తేటి ప్రభాకర్ జాడిశ్రీను, బద్ది శంకర్, తొర్రెమ్ రాజేశ్వర్, మడవి చంద్రశేఖర్,8వ వార్డ్ మెంబర్ తొర్రెం మానస పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబ యజమానిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబా నికి తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యంతో పాటు 10 లీటర్ల వంట నూనెను అందజేశారు.ఈ సందర్భం గా బిజెపి పార్టీ నాయకు లు మాట్లాడుతూ. ఆపద లో ఉన్న పేద కుటుం బా లను ఆదుకోవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు కొండ లింగయ్య, పోర్తేటి ధర్మయ్య ,పోర్తేటి పాపయ్య, సాయి బాపు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల బస్ డ్రైవర్స్ యూనియన్ కార్యాల యాన్ని ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



మే 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణం చెక్ పోస్ట్ ఏరియా లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ కాలేజీలు, స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ కార్యాల యాన్ని ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడు తూ...విద్యార్థుల భద్రతే ముఖ్యమని, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, కనీస వేతనాలు అందేలా చూస్తానని త్వరలోనే ప్రైవేట్ కాలేజీలు స్కూల్ వాళ్ళతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి బస్సు డ్రైవర్ల సమస్యలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిరి కాంగ్రెస్ పార్టీ కొమరంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మాజీ సంతోష్, యూనియన్ అధ్యక్షులు షేక్ షబీర్, వైస్ ప్రెసిడెంట్ కొసరి మనోజ్,కార్యదర్శి గొల్లపల్లి రవి,సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాపర్తి రూపేష్ వనిత దంపతుల కుమార్తె చిన్నారి రిషిత సారీ ఫంక్షన్ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి కోవా అరుణ, చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్

లతో కలిసిపాల్గొన్న ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవాలక్ష్మి:




మే 10 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా?, ఆసిఫాబాద్ నియో జకవర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి సిబ్బంది సందీప్ నగర్ వాసి రాపర్తి రూపేష్ – వనిత దంపతుల కుమార్తె చిన్నారి రిషిత సారీ ఫంక్షన్ వేడుకలో తన తనయురాలు మాజీ జడ్పిటిసి కోవ అరుణ, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, బిఆర్ఎస్ పార్టీ నాయకు రాలు మర్సకోల సరస్వతి ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి,నాయకులు దూడల అశోక్,సిహెచ్ రవి,జీవన్ అరవింద్, లోధాలతో కలిసి రితిష సారీ ఫంక్షన్ వేడుక లో పాల్గొన్నారు. చిన్నారి రిషితను నిండు మనసు తో ఆశీర్వదించారు. అనంతరం తన సిబ్బంది సందీప్ నగర్ వాసి రాపర్తి రూపేష్ వనిత దంపతుల కు శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్యుల రాతలతో రోగులు లబోదిబో!

--చదవలేని బ్రహ్మరాతలు తెలిసేదేలా

మంచిర్యాలరూరల్

**మే10(ప్రజాజ్యోతి)**మంచిర్యాల జిల్లాలో ఆరోగ్య సేవల రంగం వేగంగా విస్తరిస్తోంది.వందల సంఖ్యలో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి. ఈవిస్తరణతో పాటు పారదర్శకత,నైతిక ప్రమాణాల విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా వైద్యులు రాసే ప్రిస్క్రిప్షన్లు సాధారణ ప్రజలకు అర్థంకాని విధంగా ఉండటం,బ్రాండ్ మందులకే ప్రాధాన్యం ఇవ్వడం,జనరిక్ మందులు పక్కనపడిపోవడం వంటి అంశాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.



**--అర్థంకాని ప్రిస్క్రిప్షన్లు -- సాధారణ సమస్య కాదు**

వైద్యులు రాసే మందుల చీటీలు రోగులకు మాత్రమే కాకుండా ఫార్మసీ సిబ్బందికీ కూడా సరిగా అర్థంకాని పరిస్థితి తరచూ కనిపిస్తోంది. చాలాసార్లు ప్రిస్క్రిప్షన్ రాతలు అంత క్లిష్టంగా ఉండటంతో,అదే ఆసుపత్రికి సంబంధించిన మెడికల్ షాపుల్లోనే మందులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీని వల్ల రోగులకు ఎంపిక స్వేచ్ఛ తగ్గిపోతుంది.

**--బ్రాండ్ మందుల ప్రాబల్యం -- ఖర్చు భారం**

ప్రిస్క్రిప్షన్లలో ఎక్కువగా బ్రాండ్ పేర్లే కనిపించడం వల్ల,తక్కువ ధరలో లభించే జనరిక్ మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పొందే అవకాశం తగ్గిపోతోంది.ఫార్మా కంపెనీలతో వైద్యుల అనుబంధాలపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, ఈపరిస్థితి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెంచుతోంది.

**-- చట్టాలు స్పష్టత! అమలు బలహీనమేనా?**

నేషనల్ మెడికల్ కమిషన్ ఆధ్వర్యంలోని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ప్రొఫెషనల్ కండక్ట్ ,ఈక్వాలిటీ అండ్ ఎథిక్స్ ) రెగ్యులేషన్స్2002 ప్రకారం:సెక్షన్1.5ప్రకారం వైద్యుడు ప్రిస్క్రిప్షన్ను స్పష్టంగా,చదవగలిగే విధంగా రాయాలి సెక్షన్6.2 ప్రకారం ఫార్మా కంపెనీల ప్రభావం లేకుండా స్వతంత్రంగా మందులు సూచించాలి.అదనంగా,2016లో జారీ చేసిన మార్గదర్శకాల్లో జనరిక్ పేర్లతో మందులు రాయాలని సూచించారని సమాచారం.ఇక డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం సెక్షన్18 నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయం నిషేధం.అంతేకాకుండా నేషనల్ ఫార్మసిటికల్ ప్రైసింగ్ అథారిటీ అమలు చేస్తున్న డీపీసీఓ2013 ద్వారా ముఖ్యమైన మందుల ధరలను నియంత్రిస్తున్నారు.

**-- అధికారుల పాత్రపై అనుమానాలు**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి,నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో చట్టాల అమలు పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆరోగ్య వ్యవస్థలో నమ్మకం నిలబెట్టుకోవాలంటే పారదర్శకత అత్యవసరం.చదవలేని ప్రిస్క్రిప్షన్లు చిన్న సమస్యగా కనిపించినప్పటికీ, అది రోగి హక్కులను నేరుగా ప్రభావితం చేసే అంశం. మంచిర్యాల జిల్లాలో ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

## బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు.. బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వడ్లుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

## గీత కార్మికులకు సబ్సిడీతో జీవన ఆధారం కల్పించాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సారంగపూర్ :** ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యాలు ఇచ్చి జీవన ఆధారం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ,దీవెనలు గీత కార్మికుల పైన ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## దళిత యువకుని దారుణ హత్య.. గాడిదల గండి సమీపంలో కుళ్లిన మృతదేహం లభ్యం

**మంథని :** రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్లిన స్థితిలో ఆయన మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న వంశీ కనబడకుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది.

## ఖానాపూర్ బస్టాండ్ లో అపరిశుభ్రత



**ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బస్టాండ్ ప్రాంగణంలో పట్టించుకునే వారు లేక అపరిశుభ్రత చోటుచేసుకుంది బస్టాండ్ ప్రాంగణం తో పాటు ప్లాట్ ఫామ్ తో సహా ఆరు బయట సైతం చెత్తాచెదారంతో నిండిపోయింది ఆర్టీసీ కాంట్రాక్టు పారిశుద్ధ కార్మికులు ఉదయం శుభ్రం చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా విసుక్కున్నారు ప్రయాణికులతో ఎప్పుడు కిక్కిరిసి ఉండే బస్టాండ్ వారంలో రెండు రోజులు ఖానాపూర్లో బుధవారం ఆదివారం సంతతో మరింత సందడి నెలకొంటుంది అలనపాలన సరైన విధంగా లేకపోవడం వల్ల బస్టాండ్ ఎప్పటికప్పుడు పూడ్చి తుడిచే కార్మికులు కరువైనట్లు కనబడుతోంది ఆర్టీసీ అధికారు లు పట్టించుకోని ఎప్పటికప్పుడు బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రపరచి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా మెలగాలని ప్రయాణికులు పట్టణ ప్రజలు కోరుతున్నారు

## ప్రధాని మోదీ గర్జన కోసం కదిలిన కమల దళం పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీగా తరలివెళ్లిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ శ్రేణులు





**మే 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం బిజేపీ నాయకులు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ నుండి కొమరం భీం జిల్లా రెబ్బెన మండల బీజేపీ నాయకులు,కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణం ప్రపంచం గర్వం చదగ్గ నాయకుడు నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివస్తున్నారని అన్నారు. తెలంగాణలో మార్పు కోరుకుంటున్న ప్రజల గొంతుకగా ఈ సభ నిలుస్తుందని, రెబ్బెన మండలం నుండి వంద లాది మంది కార్యకర్తలు ఈ మహాసభలో పాల్గొని తమ మద్దతు తెలుపుతు న్నారని పేర్కొన్నారు. భారత్ మాతాకీ జై, జై బీజేపీ నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా సభకు బయలుదేరారని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై. కృష్ణ కుమారి. జిల్లా కార్యదర్శి చెపూరి నవిన్ గౌడ్. మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు. వల్క శ్రీధర్ మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్లు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.